శంభో మహాదేవ

ఆదాయం : 02

వ్యయం: 08

# రాశిఫలాలు

గౌరవం: 06

అగౌరవం: 02

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**వృశ్చికరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా ఒడిదుడుకులు ఎదురవుతాయి. ప్రతి విషయాన్ని ఎంతో జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎన్నిరకాల ఆటంకాలు వచ్చినా శుభకార్యాలు మాత్రం పూర్తి అవుతాయి. విద్యాసంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. గురువు షష్ఠమ, సప్తమ స్థాన సంచారం, రాహువు జన్మవ్యయ స్థాన సంచారం, కేతువు, సప్తమ, షష్ఠమ స్థాన సంచారం, శని వ్యయ స్థాన ఏకాదశ సంచారం, సూర్య,చంద్ర గ్రహణాలు, గురు, శుక్ర మౌఢ్యములను నిర్దేశిస్తున్నాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు అవకాశాలు కొంత ఆలస్యంగా కలిసి వస్తాయి. ప్రేమ వివాహాలు విఫలం అవుతాయి. కీళ్ళ నొప్పులు, గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్స్, ఎలర్జీ సమస్యలు బాధిస్తాయి. వారసత్వంగా రావాల్సిన ఆస్తుల విషయంలో మడత పేచీలు ఏర్పడతాయి. సామాజిక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు యూనియన్‌కి సంబంధించిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. కోర్టు సంబంధమైన వ్యవహారాలు, తీర్పులు అనుకూలంగా వచ్చిన దాని వల్ల ఇప్పటికిప్పుడు ప్రయోజనం ఉండదు. విదేశీయాన సంబంధమైన విషయాలు రెండవ ప్రయత్నంలో సఫలీకృతం అవుతాయి. విదేశాలలో ఉన్న వారికి కాస్త ఊరట కలిగించే ఉద్యోగం లభిస్తుంది. చదువులో మీ ఊహలకు, అంచనాలకు తగినంత శాతం రాదు. మొత్తం మీద మంచి స్థానంలో అయితే నిలబడతారు. వ్యాపార సంబంధమైన విషయాలలో రొటేషన్ తక్కువగా ఉంటాయి. లాభాలు తక్కువగానే ఉంటాయి. జనరల్ నాలెడ్జ్ ఇతర భాషలలో పరిజ్ఞానం కోసం విశేషంగా కృషి చేస్తారు. రాజకీయంగా అతికష్టం మీద ఓ పదవిని సంపాదించగలుగుతారు. విద్యార్థినీ, విద్యార్థులకు చిన్న తరహా వ్యాపారం చేసుకునే వారికి కాలం అనుకూలంగా ఉంది. ఇతరుల పేరు మీద మీరు చేసే వ్యాపారాలు బాగుంటాయి. విదేశాల్లో ఉన్న మీ మిత్రులు, బంధువర్గం పెట్టిన పెట్టుబడికి తగిన లాభాలు చూపిస్తారు. నిష్కారణమైన ద్వేషాలు, తగాదాలు, చికాకు కలిగిస్తాయి. నూతనమైన వైద్య విధానంతో ఆరోగ్యాన్ని సరిదిద్దుకుంటారు. సమయానికి చేతికి అందవలసిన ధనం అందకపోవచ్చు. మీరు ఇవ్వవలసిన చోట ఒత్తిడి పెరుగుతుంది. ఉద్యోగమే ఒక సవాల్‌గా మారుతుంది. కొద్దిపాటి వైఫల్యాలు ఏర్పడిన దానిని భూతద్దంలో చూపించే వాళ్ళు అధికం అవుతారు. మీడియాపట్ల అప్రమత్తంగా ఉండండి. ప్రజా సంబంధాలు జాగ్రత్తగా నడుపుకోవడం కష్టతరం అవుతుంది. ఉద్యోగపరంగా కష్టపడినందుకు ప్రతిఫలం దక్కుతుంది. ప్రమోషన్ లభిస్తుంది. లభించిన ప్రమోషన్ ద్వారా మీ సహచరులకు కూడా మీరు న్యాయం చేస్తారు. ఆదాయానికి మించిన ఖర్చులు తప్పవు. మిమ్మల్ని మీరు ప్రశాంతంగా ఉంచుకోవడానికి గాను సాధ్యమైనంత వరకు వివాదాలకు దూరంగా ఉంటారు. కుటుంబంలోని పెద్దల ఆరోగ్య విషయమై అధిక శ్రద్ధ అవసరం అవుతుంది. వ్రాత పూర్వక ఒప్పందాలు జరుగవలసిన చోట మౌకిక ఒప్పందాలతో సరిపెట్టుకోవాల్సి ఉంటుంది. నాగసింధూరం ధరించండి. సెంటిమెంట్ వ్యాపార వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. ప్రమోషన్ పరీక్షలలో విజయం

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

సాధిస్తారు. అందివచ్చిన అవకాశాలు చేజార్చుకోకుండా ఉపయోగించగలిగితే మంచి ఫలితాలు సాధిస్తారు. మీపై వచ్చిన నిందారోపణ రూపుమాపుకోవడానికి గాను గట్టి ప్రయత్నాలు  చేస్తారు. ఇతర భాషలలో ప్రావీణ్యతను సంపాదించటానికి గాను షార్ట్‌టర్మ్ కోర్సులలో చేరతారు. సుదూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. కొన్ని సందర్భాలలో అధికంగా కష్టపడవల్సినప్పటికీ సానుకూల ఫలితాలు సాధిస్తారు. టీం వర్క్ అంటే మీరు, మీరు అంటే టీం వర్క్ అన్న విధంగా కార్యాలయంలో ప్రతి పనికి మిమ్మల్ని బాధ్యులను చేస్తారు. వ్యక్తిగత సామర్ధ్యం వలన ఇటువంటి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించగలుగుతారు. కుటుంబ ఖర్చులు మీ అంచనాలను దాటి ఉంటాయి. కార్యాలయంలో నూతన సిబ్బందికి స్థానం కల్పిస్తారు. రోజువారీ ప్రయాణాలలో జాగ్రత్తలు చాలా అవసరము. మీకంటూ ఓ సానుభూతి వర్గాన్ని ఏర్పరచుకుంటారు. నివురుగప్పిన నిప్పులా ఉన్న కీలకమైన సమస్యలు పరిష్కరించాలని ప్రయత్నాలు కొనసాగిస్తారు.నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి ఋణయత్నాలకై మీరు చేసే ప్రయత్నాలు సానుకూల పడతాయి. శత్రువులు మిమ్మల్ని తక్కువగా అంచనా వేసి భంగపడతారు. కుటుంబ వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. మొత్తం మీద ఈ విషయం సానుకూల పడుతుంది. నేల విడిచి సాము చేయరు. చాలా సందర్భాలలో ఉన్నదానితో తృప్తి పడతారు.  సంతానం యోగక్షేమాలపైన అధిక శ్రద్ధను కనబరుస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే! పరోక్షలాభం అని గుర్తిస్తారు. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూలపడతాయి. నిపుణుల సలహాలను అమలు చేస్తారు.

భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్రనామమాత్రం అవుతుంది. మీది ప్రధాన పాత్ర అవుతుంది. రాయితీలు పొందడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి గాను  కావల్సిన ప్రాథమిక వనరులను సమకూర్చుకుంటారు. కుటుంబపరమైన ఒడిదుడుకులను అధిగమిస్తారు. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ఆరోగ్య సూత్రాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. సహోదర, సహోదరీ వర్గంతో భేదాభిప్రాయాలు వస్తాయి. ప్రతికూలమైన కాలానికి ఎదురీది అనుకూల ఫలితాలు సాధించడానికి ఎంతగానో శ్రమిస్తారు. దైవానుగ్రహం లేనట్లుగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. మిత్రుల సహాయ సహకారాల వల్ల మానసిక ప్రశాంతతను కొంతమేర పొందగలుగుతారు. విలువైన వస్తువులను, వాయిదా పద్ధతులలో కొనుగోలు చేస్తారు. రాజకీయ, సాంస్కృతిక, కళారంగాలలోని వారికి అనుకూలంగా ఉంది. అనసవరమైన వివాదాలతో కాలయాపన చేసి మీ సన్నిహితులను ఒక గాడిలో పెట్టడానికిగాను, గట్టి ప్రయత్నాలు చేస్తారు. చోరభయం పొంచి ఉంది. జాగ్రత్తలు వహించండి. ముఖ్యమైన వ్యక్తులతోటి పరిచయాలు అంతగా ఉపయోగపడవు. మౌనాన్ని, సహనాన్ని అధికంగా కనబరుస్తారు. ఆత్మసాక్షికి విలువనిచ్చి కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాజకీయనాయకుల వల్ల మీ అధికార స్వేచ్ఛకు ఇబ్బందులు కలుగుతాయి. మీ విధినిర్వహణలో ఆటంకాలు ఏర్పడతాయి. ఉన్నత స్థానంలో ఉన్నాం అన్న సంతృప్తి మిగలదు. జీవితభాగస్వామితో భేదాభిప్రాయాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. జ్యేష్ఠసంతాన విషయమై అధికమైన జాగ్రత్తలు అవసరం అవుతాయి. విదేశాలలో ఉండి గ్రీన్‌కార్డుకోసం ప్రయత్నించే వారికి సానుకూల ఫలితాలు లభిస్తాయి. కొనుగోలు చేసిన స్థిరాస్థుల విలువ తగ్గుతుంది. కొన్నిచోట్ల పెరుగుతుంది. కంటికి సంబంధించిన ఇబ్బందులు ఏర్పడతాయి. సైట్ పెరుగుతుంది. సహాయం చేస్తామని మీకు మాట ఇచ్చిన వారు సకాలంలో అందుబాటులో లేని కారణంగా తాత్కాలికంగా ఇబ్బందులు

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

ఎదుర్కొన వలసి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు మీ కనుసన్నల్లో సాగుతాయి. ప్రయాణాలు, బంధుమిత్రుల రాకపోకలు అధిక ధనవ్యయానికి, ఆనందోత్సాహాలకు కారణం అవుతాయి. క్రయవిక్రయాలు లాభసాటిగా ఉంటాయి. నూతన అవకాశాలు లాభిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ప్రజా సంబంధాలను విస్తృత ఏర్పరచుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు , ప్రకటనలు లాభిస్తాయి. సకాలంలో సందర్భానికి తగిన నిర్ణయాలు తీసుకొని నష్టం రాకుండా జాగ్రత్త పడతారు. ఉపయుక్తమైన ప్రయాణాలు, చర్చలు ఫలవంతంగా సాగుతాయి. మాటతీరులో జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగిన సూచన. సంస్థను విస్తరింపజేయడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు కొంతమేర కలిసి వస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. దీర్ఘాలోచనలు చోటు చేసుకుంటాయి. ఏకాంతపు ఆలోచనలు కూడా తప్పవు. ఒకే సమయంలో అనేక పనులను సానుకూల పరచుకోవలసి వస్తుంది. నూతన పరిచయాలు ఉపకరించేవిగా ఉంటాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. మీ పరపతి మీకు తెలియకుండా దుర్వినియోగం అవుతుంది. మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల సన్నిహితుల మీద నమ్మకం వల్ల కొన్ని సందర్భాలలో నష్టపోయే అవకాశం ఉంది. వాస్తవ విషయాలను బేరీజు వేసి నిర్ణయాలు తీసుకోవడంలో చురుకుదనం లోపిస్తుంది. డాక్యుమెంట్స్ లోపాలను గుర్తించి నష్టపోకుండా జాగ్రత్తపడతారు. అయితే మీ సలహాల వల్ల ఇతరులు కొన్ని విషయాలలో నష్టపోయే అవకాశం ఉంది. అందుకు సంబంధించిన నైతిక బాధ్యతను మీరు స్వీకరిస్తారు. చాలాకాలం తర్వాత బంధాలు తెగిన వ్యక్తులతో తిరిగి సంబంధాలు ఏర్పడతాయి. నిజాయితీకి స్నేహ ధర్మానికి కట్టుబడిన విషయం నిరూపించుకోవడానికి శ్రమిస్తారు. ఇతరుల తోడు లేకుండా ఏపని చేయలేని మనస్తత్వం వల్ల నష్టం విమర్శలు ఏర్పడతాయి. సంవత్సర ద్వితీయార్థంలో కోర్టుకేసులకు సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతాయి. మీ సన్నిహిత వర్గం అనుచర బంధువర్గం చేసిన తెలివి తక్కువ పనులకు ఇలాంటి ఇబ్బందులు వస్తాయి. రాజకీయరంగంలో మీకు ముఖ్యమైన వారు మీ ద్వారా సహాయం పొందిన వారు కీలక సమయంలో తప్పుకుంటారు. ఉండగా ఉండరు. ఇది దీర్ఘకాలక విరోధాలకు దారి తీస్తుంది. క్రమశిక్షణతో కూడిన కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులపై అతిగా అధారపడకూడదని నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులపై అతిగా ఆధారపడకూడదని నిర్ణయించుకుంటారు. మొత్తం మీద ఈ సంవత్సరం ఆటుపోట్లను తట్టుకొని ఆర్థికంగా నష్టపోకుండా నిలబడతారు. వ్యవసాయపరంగా శ్రమకు తగిన ఫలితాలు వస్తాయి. విందులు, వినోదాలు సంతృప్తిని ఇస్తాయి. అవసరాలకు తగినంత ధనం ఏదోరకంగా సర్దుబాటు అవుతుంది. మీ పరపతిని పెంచుకోవడానికిగాను, చేసే ప్రయత్నాలు కొద్దిగా ఫలిస్తాయి. మీకు మేలు చేకూర్చే ఉత్తర్వులను సంవత్సరాంతంలో అందుకుంటారు. పనులు పూర్తి అయ్యేవరకు, ఓ కొలిక్కి వచ్చే వరకు మీ మనసులో మాట బయటపెట్టవద్దు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోను, వ్యాపార ప్రదేశంలోను ధూపం వేయండి. పోటీ తత్వాన్ని మరింత పెంచుకుంటారు. వెన్నునొప్పి మధ్యమధ్యలో బాధిస్తుంది. ప్రతికూల వాతావరణంలో కూడా మీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. ప్రింట్ మీడియా వల్ల, ఎలక్ట్రానిక్ మీడియావల్ల లబ్ది పొందుతారు. ముఖ్యమైన బరువు బాధ్యతలను దించుకుంటారు. ఈ దృష్టిలో ఇది కీలకమైన సంవత్సరము ఈ సంవత్సరము సాధించే ఫలితాలను బట్టి భవిష్యత్తులో ముఖ్యమైన ఘట్టాలు ఆధారపడి ఉంటాయని భావిస్తారు. చౌకబారు ఆరోపణలు కోపం తెప్పిస్తాయి. అందుకు కారకులైన వారి మీద ప్రతీకారం తీర్చుకుంటారు. ఇతరుల

Copyright © 2012 mulugu.com All Rights Reserved

పేరు మీద మీరు చేసే కాంట్రాక్టులు లాభిస్తాయి. సబ్‌కాంట్రాక్టులలో మీ వాటా అతికష్టం మీద వస్తుంది. ఆత్మీయులు, స్నేహవర్గం, బంధువర్గం దగ్గరవుతారు. అధికం అవుతారు. అయితే వాళ్ళ చిరునవ్వుల వెనుక దాగిన విష మనస్తత్వాన్ని గ్రహించలేరు. సమాజం పోకడ ఎలా ఉన్నా ఎవరినో ఒకరిని నమ్మక తప్పదు కదా! అని సరిపెట్టుకుంటారు. కొన్నివిధానాలను మార్చుకొని నూతన పంథాలో పాత విషయాలు అందరు మరిచిపోయేలా చేస్తారు. కొన్ని విషయాలు మరుగున పడితే గానీ కొత్త పథకాలు, వ్యూహాలు లాభించదని గ్రహిస్తారు. నూతన పరిచయాలకు ప్రాధాన్యతనిస్తారు. ఆడంబరానికి ప్రాధాన్యనిస్తారు. దీర్ఘకాలికంగా మిమ్ములను ఆశ్రయించి ఉన్నవారు కొంతమంది దూరంగా తప్పుకుంటారు. ఇందుకు కారణాలు సంపూర్ణంగా మీకు తెలియవు. ఉద్యోగపరంగా స్థాన చలనం సంభవిస్తుంది. మీ సహోద్యోగులు అడ్డదారిలో మీ ప్రయోజనాలు, సౌకర్యాలు పొందుతారు. ఇది మీకు మనోవేదనకు కారణం అవుతుంది. గతంలో పెట్టుబడి పెట్టిన ధనం చేతికి రావడం అనుమానాస్పదం అవుతుంది. ప్రకృతి బీభత్సాల వల్ల సామాజిక పరిస్థితుల వల్ల ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, నష్టపోతారు. ఉద్యోగంలో ప్రయోజనం లేనటువంటి బాధ్యతలను నిర్వహిస్తారు. ఆకర్షణీయమైన స్కీంలలో చేరవద్దు. దైవాంశ సంభూతులమని ప్రచారం చేసుకొనే వారిపట్ల జాగ్రత్త వహించండి. పన్నులు వసూలు చేయు అధికారుల వల్ల చిక్కులు ఏర్పడతాయి. ఇన్సూరెన్స్ విషయంలో అశ్రద్ధ ఎంతమాత్రం పనికి రాదు. పేర్లు అడ్రస్‌ల పొరపాటు వల్ల, ఫోన్ నెంబర్ల పొరపాటు వల్ల మీకు అందవలసిన ముఖ్య సమాచారం ఆలస్యం అవుతుంది. గృహంలో కొన్ని మార్పులు, చేర్పులు చేస్తారు. మీ ద్వారా సమస్త సలహాలు తీసుకొని సమాజంలో మీ స్థాయికి చేరిన వాళ్ళు మీకు ఉపయోగపడే సలహాలు కానీ, సమాచారం గానీ, రవ్వంత తెలీయకుండా గోప్యంగా వ్యవహరిస్తారు. వాళ్ళకు నష్టం లేకున్నా మీకు మంచి జరగకూడదనే వాళ్ళ సిద్ధాంతం నమ్మక ద్రోహులకు సమయం చూసి మీరే వాత పెడతారు. ఈ సంవత్సరము మహాపాశుపత కంకణం చేతికి ధరించడం చెప్పదగిన సూచన. ఏలిననాటి శని ఉన్నందున 4 శనివారాలు శనికి తైలాభిషేకం చేయించడం మంచిది. కాలభైరవ రూపు మెడలో ధరించండి.

**వృశ్చికరాశి స్త్రీలకు ప్రత్యేకం -** వృశ్చికరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. స్వయంకృషితో అన్నిమంచి విజయాలను నమోదు చేసుకుంటారు. ఇతరుల మీద ఆధారపడి జీవించకుండా స్వతంత్రంగా ఉండాలని మీ భావన. ఇందుకు సంబంధించి మీరు చేసే కృషి ఫలిస్తుంది. వృత్తి, ఉద్యోగ వ్యాపార వ్యవహారాలలో గట్టిపోటీ ఎదుర్కొనవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. లాభాలు ప్రయోజనాలు సాధారణంగా ఉంటాయి. విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. ఉన్నత విద్యను అభ్యసించగలుగుతారు. విదేశీయాన యోగ్యత కూడా ఉంది. మెరిట్ మార్కులు వస్తాయి గానీ, సంతృప్తి ఉండదు. జీవితంలో ఓ ముఖ్యమైన విషయానికి సంబంధించి మీరు స్వతంత్ర నిర్ణయం తీసుకుంటారు. అందువల్ల కుటుంబ సభ్యులకు మనస్తాపం కలుగుతుంది. ఇతరులు నమ్మి మీకు అప్పజెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారు. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. సంవత్సర ద్వితీయార్థంలో విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. స్వగృహం నిర్మించుకోవాలనే మీ కల నిజమవుతుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. కోర్టు తీర్పులు అనుకూలంగా ఉంటాయి. సంతానం వల్ల చిక్కులు, చికాకులు ఏర్పడతాయి. మారనటువంటి మొండి వ్యక్తులతో విసిగి పోతారు. తెంచుకుందాం అన్నా తెంచుకోలేని బంధంగా మారుతుంది. పోనీ సర్దుకుపోదాం అనుకుంటే దానికి పరిస్థితులు

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

అనుకూలించవు. ఆత్మీయులైన కొంతమంది వ్యక్తులతో విడిపోవడం అనివార్యంగా తోస్తుంది. పునః జీవితం ప్రారంభించామన్న భావన కలుగుతుంది. ఓ వ్యక్తిని హింసించే అధికారం ఎవరు ఎవరికి ఇచ్చారన్నది సమాధానం లేని ప్రశ్నగా మిగులుతుంది. పరాయమ్మ కన్నబిడ్డను సొంతబిడ్డల వలె ఆధారించిన స్త్రీ మూర్తుల గురించి వినడమే తప్ప నిజజీవితంలో చూడలేకపోవడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. సహోదర, సహోదరీ వర్గానికి ఆర్థికంగా సహాయపడతారు. ఆర్థికపరమైన ఒడిదుడుకులు ఉంటాయి. ఋణాలు చేయడం, తీర్చడం వంటివి జరుగుతూ ఉంటాయి. కార్యాలయంలో చిల్లరమల్లర రాజకీయాలు చికాకు కలిగిస్తాయి. ఎంతకష్టపడ్డ గుర్తింపు లభించదు. కళా,సాంస్కృతిక రంగాలలో మంచి గుర్తింపు లభిస్తుంది. మీ చిన్ననాటి జ్ఞాపకాలు, చేదు అనుభవాలు మీ బిడ్డలకు చెబుతారు. మారుతున్న సమాజంలో విష సంస్కృతికి ఆకర్షితులు కావద్దని గట్టిగా చెబుతారు. అవివాహితులైన వారికి వివాహకాలం. పునఃవివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి కూడా కాలం అనుకూలంగా ఉంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. తాత్కాలిక ఉద్యోగాలు చేసే వారికి ఉద్యోగాలు పరిమితమవుతాయి. నూతన వాహనం కొనుగోలు చేసే అవకాశం ఉంది. పిల్లలకు ద్విచక్రవాహనం ఎంతమాత్రం కొనిపెట్టవద్దు. భార్యాభర్తల మధ్య భేదాభిప్రాయాలు ఉన్న ఆర్థిక విషయాలలో మాత్రం ఏకాభిప్రాయం ఉంటుంది. చాలా మందికి మీరు సంపాదిస్తున్న సంపాదన మీద చూపు తప్ప మీ మీద కాదని గ్రహించండి. ఉన్నత స్థానంలోని వ్యక్తులు మీతో కూడి వస్తారు. అలంకార సంబంధమైన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపార విస్తరణకు విశేషంగా కృషి చేసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ప్రేమ వివాహాలు వివాదాస్పదం అవుతాయి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండం. శనికి తైలాభిషేకం చేయించుకోవడం, కాలభైరవ రూపు మెడలో ధరించడం చెప్పదగిన సూచన.

MULUGU.COM


# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748


Copyright © 2012 mulugu.com All Rights Reserved